❖ **దిగుబడి :** ఎకారానికి 1.5-2 టన్నుల వరకు ఎండుకొమ్ములు దిగుబడి వస్తుంది.

❖ **గమనిక :** నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ సరళ ఆర్థికాంశాలను ప్రభావితం చేస్తాయి.

❖ **ఉపయోగములు :** వస ఎండిన రైజోమ్‌లు మత్తు పానీయాలను సుగంధభరితంగా చేయుటకు, బుద్ధి మాంధ్యము, నిస్సత్తువ మతిమరపు, మానసిక బుర్గ్మతులు, మాట స్పష్టత కోరకు ఉపయోగిస్తున్నారు. వేళ్లలో అసరోన్ వంటి రసాయనాలు ఉన్నందున గొంతు వ్యాధులు, కడుపు నొప్పి, జ్వరం కాలేయం, రొమ్ము నొప్పులనివారణలోను, మూత్రపిండ వ్యాధులలోను ల్యూకోడిర్మా నివారణ, ఉబ్బసం, అతిసారం, జీర్ణశక్తి వృద్ధి చేయుటకు ఉపయోగిస్తారు.


**తెలంగాణ రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు**

6వ అంతస్థు, TSGLI బిల్డింగ్, తిలక్ రోడ్, ఆబిడ్స్, హైదరాబాదు - 500 001.

ఫోన్ : +91 40 66364094, 24764096. website : www.tsmpb.in

E-mail : tsmapb@gmail.com


# వస సాగు వివరములు

## (అకోరస్-కెలామస్)



| | | |
|---|---|---|
| సాధారణ నామము | : | వచ్ |
| శాస్త్రీయ నామము | : | అకోరస్ కెలామస్ |
| కుటుంబము | : | అరేసి |
| ప్రాంతీయ నామము | : | వస |
| వాణిజ్యనామము | : | వచ్ |
| ఉపయోగపడు భాగములు | : | వేర్లు, కొమ్ములు |


**తెలంగాణ రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు**

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ

# వస

(అకోరస్ - కెలామస్)

- **పరిచయము :** అకోరస్ కెలామస్ అనే శాస్త్రీయ నామం కల్గిన ఈ మొక్క అరేసీ కుటుంబానికి చెందిన బహు వార్షిక గుల్మం. ఈ మొక్క 50 నుండి 60 సెం.మీ వరకు ఎత్తు పెరుగుతుంది. ఆకులు సన్నగా పొడవుగా లేత లేదా ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఆకులు 15 నుంచి 75 సెం.మీ పొడవు 3.2 నుంచి 3.8 సెం.మీ. వెడల్పుతో ఉంటాయి. పుష్పాలు కాడమీద ఏర్పడతాయి వేర్లు భూమిలోపల 30 నుంచి 60 సెం.మీ. వరకు వ్యాప్తి చెంది ఉంటాయి.



- **వ్యాప్తి :** భారతదేశము, శ్రీలంక దేశాల్లో వ్యాపించి ఉంది. సిక్కిం, హిమాలయ ప్రాంతాలు, కర్ణాటక, తమిళనాడులోని శేలం ప్రాంతం, తెలంగాణలోని నల్గొండ మరియు గద్వాల జిల్లాలలో సాగు చేయడం జరుగుచున్నది.
- **నేలలు :** తేమగా ఉండే నేలలు, బంక నేలలు, తేలిక పాటి నేలలు ఎర్రనేలలు అనుకూలం, వరి పంట సాగు చేసే పద్ధతిలోనే దీని కూడ దమ్ము చేసి నీరు నిలువ ఉంచిసాగు చేయాలి. ఇది ఎక్కువ నీటి వసతి ఉన్న ప్రాంతాలలో పండించ దగిన పంట
- **వాతవరణం :** ఉష్ణ, సమశీతోష్ణ మండలాలలో సాగు చేయవచ్చును. దీనికి 10-38° సెల్సియస్ ఉష్ణోగ్రత, 70-250 సెం.మీ. వర్షపాతం అనుకూలం
- **పంటకాలం:** జూన్ - జులై నుండి మార్చి - ఏప్రిల్ వరకు (10నెలలు)
- **నాటే దూరం :** వరసకు వరుసకు మధ్య దూరం 60 సెం.మీ. మొక్కకు మొక్కకు మధ్య 30 సెం.మీ. దూరం ఉండాలి.
- **ఎరువులు :** వరి సాగు చేసే పద్ధతిలాగే భూమిని తయారు చేసి ఎకరానికి 8-10 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 50 కిలోల భాస్వరం మరియు 25 కిలోల పోటాష్ వేసుకోవాలి. నాటిన 3 నెలలకు ఒకసారి, మరియు 6 నెలలకు ఒక సారి 25 కిలోల నత్రజని వేసుకోవాలి.
- **అంతరకృషి :** మొత్తం పంటకాలంలో 4-5 సార్లు కలుపుతీయాలి. ప్రతిసారి మొక్క మొదలు దగ్గర మట్టి గట్టిగా నోక్కాలి.
- **సస్యరక్షణ :** ముఖ్యంగా పిండి పురుగు మరియు గొంగళి పురుగు అశిస్తాయి. తెగుళ్ళలో ఆకుపచ్చ ముఖ్యమైనవి.

  1. గొంగళి పురుగు నివారణకు 1 లీటరు నీటికి 4 మి.లీ. వేప నూనే కలిపి ఆకుల మీద పిచికారి చేయాలి. అలాగే కాండం చుట్టు తడపాలి.

  2. ఆకుపచ్చ నివారణకు లీటరు నీటికి 1 గ్రా. మాంకోజెబ్ మరియు పిండి పురుగు నివారణకు లీటరు నీటికి క్లోరిఫైరిఫాస్ 2 మి.లీ. కలిపి పిచికారి చేయాలి. తప్పనిసరి పరిస్థితిలోనే రసాయనిక మందులువాడాలి.

- **పంట సేకరణ :** నాటిన 10 నెలల తరువాత పొలం పాక్షికంగా ఎండబెట్టి నాగలితో దున్ని వేరు కొమ్ములు తీయాలి. వీటిని 5-7 సెం.మీ. పొడవు గల ముక్కలు చేసి, కడిగి పీచు వేర్లు తొలగించి గాలి తగిలే చోట నీడలో ఆరబెట్టాలి. ఎండిన తరువాత గరుకుగా ఉండే రాయికి రుద్ది పొలుసు తోలగించి పలుచటి గోనెసంచిలో నింపాలి.